# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన–2 తేదిః 11.9.2014.

అన్ని రంగాలలో మాదిరిగానే క్రీడా రంగంలో కూడా సమైక్యాంధ్రప్రదేశ్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని, ఇప్పుడు ఆ అన్యాయాన్ని సవరించాలని క్రీడాకారులను ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అన్నారు. 2002 ఆసియా క్రీడలలో గోల్డ్ మెడల్ సాధించిన అదిలాబాద్ జిల్లా బెల్లంపల్లికి చెందిన పవర్ లిఫ్టర్ సూర్య వంశి హేమలత గురువారం ముఖ్యమంత్రిని కలిశారు. తాను పవర్ లిఫ్టింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించినప్పటికి తర్వాత జరిగిన అంతర్జాతీయ క్రీడలకు తనను ఎంపిక చేయలేదని హేమలత ముఖ్యమంత్రికి వివరించారు. తన జీవితాన్నంతా క్రీడల శిక్షణకే దారపోసి ఇప్పుడు పేదరికాన్ని అనుభవిస్తున్నానని కన్నీటి పర్యంతమయ్యారు. దీంతో ముఖ్యమంత్రి కేసిఆర్ అన్ని విధాల ఆదుకుంటానని హామినిచ్చారు. ప్రభుత్వం తరపున రూ. 25 లక్షల ఆర్థిక సహాయం అందించనున్నట్లు వెల్లడించారు. ఇంటి స్థలంతో పాటు ప్రభుత్వం తరపున ఇల్లు మంజూరు చేస్తామని, క్రీడాకారులకు శిక్షణనిచ్చేందుకు ప్రభుత్వ ఉద్యోగం కూడా కల్పిస్తామని హామినిచ్చారు.

---

సిపిఆర్ఓ టు సిఎం